# పచ్చదనం పెంపు లక్ష్యం కావాలి

- ఊరూరా స్వచ్ఛదనం-పచ్చదనం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపు



పరిగి: మొక్కలు నాటి నీరు పోస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, ఆగస్టు 9: పచ్చదనం పెంపునకు ప్రతిఒక్కరూ సహకరించాలని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కోరారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరిగి లోని 7వ వార్డులో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు పెంపకం చేపట్టి, పట్టణాన్ని పచ్చదనానికి మారు పేరుగా మార్చాలని సూచించారు. మొక్కలు పెంపకం చేపట్టడం ద్వారా భావితరాలకు చక్కటి వాతావరణం అందించిన వారమవుతామని పేర్కొన్నారు. ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపడుతామని ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు వెంకటేశ్, వారాల రవీంద్ర, ఎదిరె కృష్ణ, మునీర్, కిరణ్‌కుమార్, నాయకులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, తాహెర్‌అలీ, మౌలానా, మేనేజర్ నరేశ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**వికారాబాద్:** నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని వికారాబాద్ ఎంపీడీవో వినయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని అత్వేల్లి, మైలార్ దేవరంపల్లి తదితర గ్రామాల్లో ఎంపీడీవో పంచాయతీ కార్య దర్శులతో కలిసి మొక్కలు నాటారు. ధ్యాచారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పుష్పమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్ గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలను శుభ్రంగా ఉండేందుకు చర్యలు చేపట్టాలని, అలాగే వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిలువ కుండా డ్రైడే ని నిర్వహించాలన్నారు. నాటిన ప్రతి మొక్క సంరక్షించబడినప్పుడే ఫలితం ఉం టుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**బొంరాస్‌పేట:** పర్యావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని ఎంపీడీవో వెంకన్‌గౌడ్ అన్నారు. మనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు నుంచి బురాన్‌పూర్ శివారు వరకు, గాజులకుంటతండా వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడు తూ మొక్కలను పెంచడం వల్ల అడవుల శాతం పెరుగుతుందని, అడవులు ఎక్కువగా ఉంటేనే వర్షాలు కురుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్‌కుమార్, పంచాయతీ కార్య దర్శి వెంకటయ్య, ఉపాధిహామీ టీఏ భాస్కరాచారి, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు.

**కొడంగల్:** పచ్చదనాన్ని కాపాడుకుందామని యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ జిల్లా జనర్ సెక్రెటరీ వెంకటేశం, సభ్యులు భాస్కర్, జూనియర్ కృష్ణం రాజు, మల్లేశ్, రామకృష్ణ, హర్షవర్ధన్, హరికృష్ణ, శ్రీకాంత్, శ్రవణ్‌లతో పాటు పాఠశాల ఎస్‌వో స్రవంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్: కస్తూర్బాగాంధీ పాఠశాలలో..

**ధారూరు:** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని ధారూరు మండల ప్రత్యేక అధికారి మల్లేశం అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నాగుసాన్ పల్లి, తరిగొప్పుల తదితర గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో నర్సింహులు, ఏపీ సురేశ్, ఆయా పాఠశాలల ప్రధాన ఉపా ధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

**బషీరాబాద్:** ఇంటి పరిసరాలు, గ్రామం అపరిశుభ్రంగా ఉంటే రోగాలు రావడం ఖాయమని బషీరాబాద్ ఎంపీడీవో గాలి యాదయ్య గ్రామస్తులకు సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కాశీంపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వచ్ఛదనం - పచ్చదనం అవగాహన కల్పించారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందట బర్రెలు ఎద్దులు తదితర జీవాలను కట్టి వేయొద్దని సూచించారు. పొలం దగ్గర పశువుల పాకను నిర్మించుకొని అక్కడ కట్టివేయాలని సూచించారు. రోడ్లపై పశువుల పేడను వేయవద్దని తెలిపారు. మంచినీటిని వృధాగా పోనీ యవద్దని సూచించారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పంచాయతీ కార్మికులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈసీ నరసింహ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛ దనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెడ్డిఘనపూర్ పాఠశాలలో శుక్రవారం మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఉపాధ్యాయులతో కలిసి పాఠ శాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఆవరణ లో మొక్కలు నాట డంతో విద్యార్థులకు పచ్చదనంపై అవగాహన ఏర్పడుతున్నారు. కార్యక్రమం లో ఉపాధ్యా యులు రవి కాంత్, పంచాయతీ కార్యదర్శి నయూం తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మార్కెట్ కార్యదర్శిగా విజయ్‌కుమార్



మార్కెట్ కమిటీ కార్యదర్శి, బదిలీపై వెళ్లిన కార్యదర్శిని సన్మానిస్తున్న గ్రెయిన్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు

పరిగి, ఆగస్టు 9: పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా విజయ్‌కుమార్ నియమి తులయ్యారు. ఆయన నిజామాబాద్ నుంచి పరిగి మార్కెట్ కమిటీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మార్కెట్ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. పరిగి మార్కెట్ కార్యదర్శిగా పనిచేస్తున్న సుదర్శన్‌రావు భువనగిరి మార్కెట్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. శుక్రవారం నూతన మార్కెట్ కార్యదర్శి విజయ్‌కుమార్, బదిలీపై వెళ్లిన కార్యదర్శి సుదర్శన్‌రావులను గ్రెయిన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకారపు రాజు, ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ

కులకచర్ల, ఆగస్టు 9 : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులు నిర్వహించినందుకుగాను వాటిని క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరును పరిశీలించనున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ పనుల తనిఖీలు పూర్తి చేసిన తరువాత గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడంతో పాటు మండల స్థాయిలో కూడా సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది గ్రామాల్లో నిర్వహించిన ఉపాధిహామీ పనులకు సంబంధించిన అన్ని వివరాలను సామాజిక తనిఖీ సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రశేఖర్, వెంకటేశ్, ఎంపీవో కరీమ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం..



కులకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలలో..



పరిగి: విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేస్తున్న సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు

కులకచర్ల, ఆగస్టు 9: కులకచర్ల మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆదివాసీ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదిగురువు చిత్రపటానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందర్‌రాజ్, ఉపాధ్యాయ బృంధం రాజేందర్, గోపాల్, రాములు, రమేశ్, సతీశ్, రాజు, వంశికృష్ణ, కృష్ణయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: ఆదివాసీల దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా కేంద్రం మాదారం సమితి ఆధ్వర్యంలో శుక్రవారం గుడితండా, రంగాపూర్‌తండా, మైసమ్మగడ్డ తండాలకు చెందిన 55 మంది గిరిజన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పలకలు, చాక్లెట్లను పంపిణీ చేశారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ సమన్వయకర్తలు కృష్ణకుమార్, విష్ణువర్ధన్ రావు, జిల్లా సేవా కో-ఆర్డినేటర్ ప్రభాకర్, శేఖర్‌రెడ్డి, మహేందర్, వెంకట్‌రెడ్డి, మండల విద్యాధికారి హరిశ్చంద్రలు విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు.

## న్యాయవాదుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

వికారాబాద్, ఆగస్టు 9: న్యాయవాదుల పై దాడులను ఆపాలంటే వారి కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు చిగుళ్ల పల్లి రమేశ్ అన్నారు. జనగామ జిల్లాలో న్యాయవాద దంపతుల పై పోలీసుల దాడికి నిరసన గా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు శుక్రవారం వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించారు. ఇందు కు వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.న్యాయం కోసం అహర్నిశలు పని చేసే న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, వారికి ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి న్యాయవాదుల డిమాండ్లు తీసుకువెళ్తామని హామీఇచ్చారు. న్యాయవాదుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, ఉపాధ్యక్షుడు సయ్యద్ కయ్యుమ్, న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి,యాదగిరి,రఫి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## టీజీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్ కౌంటర్ ప్రారంభం

పూడూరు, ఆగస్టు 9 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కోసమే ఆర్టీసీ ద్వారా (కార్గో) లాజిస్టిక్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు రంగారెడ్డి, నల్గొండ లాజిస్టిక్ అధికారి రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని మన్నె గూడ లో అనంతరెడ్డి ని ఏజెంటు గా నియమించి లాజిస్టిక్ కౌంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మండల వ్యాపారులు, రైతులు, ప్రజలు తమ వస్తువులను ఇతర ప్రాంతాల నుంచి (కార్గో) లాజిస్టిక్ కౌంటర్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి కూడా ఇతర ప్రాంతాలకు ఈ కౌంటర్ ద్వారా పంపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ద్వారా వస్తువులను పంపిస్తే సరైన జాగ్రత్త పడేవారు కాదని లాజిస్టిక్ కౌంటర్ల నుంచి పంపిస్తే సరైన జాగ్రత్తలతో వారి వారి గమ్య స్థానాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి, వికారాబాద్, తాండూర్ డిపోల అధికారులు భాను ప్రసాద్, చంద్రయ్య, విశ్వనాథన్ గౌడ్, ఏజెంట్ అనంతరెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ వినోద్ గౌడ్, అజీమ్ పటేల్, జాహిద్, దయగౌడ్, బాలమణి ఉన్నారు.

## 50 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి

బంట్వారం, ఆగస్టు 9: ఉద్యోగస్తులకు 50 శాతం ఫిట్మెంట్ అమలు చేయాలని మండల పీఆర్టీయూ టీజీ కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు మండలంలో శుక్రవారం సంఘం సభ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన టువంటి ఐదు డీఏలు, 50 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలన్నారు. ఇటీవల బదిలీ అయినా, రిలీవ్ కానటువంటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. సర్వీస్ రూల్స్ ని వెంటనే ఇచ్చి మండల స్థాయిలో మండల విద్యా ధికారులను మరియు జూనియర్ లెక్చరులను, డైట్ లెక్చరర్ లను నియ మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మండల ఉపాధ్యక్షులు శివయ్య మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, విక్రంరెడ్డి ,ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు రామ చం ద్రయ్య, ప్రభాకర్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి



పరిగిలోని పోచమ్మ ఆలయం వద్ద పుట్టకు పాలు పోస్తున్న భక్తులు



వికారాబాద్: పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ మంజుల

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: శ్రావణ మాసంలో వచ్చే తొలి పర్వదినం నాగుల పంచమిని శుక్రవారం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల్లోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో నాగుల పంచమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయాల వద్ద గల పుట్టలలో పాలు పోసి తమ కుటుం బాలను చల్లగా చూడాలని, తమను రక్షించాలని మొక్కుకున్నారు. నైవేద్యం సమర్పించి ఉపవాస దీక్షలు విరమించారు.శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయాల పరిసరా ల్లోని పుట్టలు గల ప్రాంతాలు భక్తులతో నిండిపోయాయి. వికారాబాద్ శివరాం నగర్ కాలనీలోని నాగదేవతకు మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల పూజలు చేశారు. తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆరు నెలలు కింద వెలసిన పుట్టకు పూజలు నిర్వహించారు. తహసీల్దార్ తారా సింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, మాజీ ఎంపీపీ అనితా గౌడ్, మాజీ జడ్పీటీసీ గౌరీ మంజుల, నాయకురాలు శకుంతల పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గుండెపోటుతో మత్స్యకారుడు మృతి

పరిగి, ఆగస్టు 9 : గుండెపోటుతో మత్స్యకారుడు మృతిచెందాడు. ఈ సంఘటన పరిగి లో చోటు చేసుకుంది. పరిగి పట్టణానికి చెందిన మత్స్యకారుడు ఆనెం ఎల్లయ్య (52) గురువారం సాయంత్రం తోటి మత్స్యకారులతో కలిసి లఖ్నాపూర్ ప్రాజెక్టు లోకి వస్తున్న వాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. రాత్రి 10 గంటల ప్రాంతంలో ఛాతిలో నొప్పి వస్తుందని ఎల్లయ్య ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో లఖ్నాపూర్ ప్రాజెక్టుకు చేపలు పట్టేందుకు వెళ్లడానికి సిద్ధమవుతుండగా ఎల్లయ్యకు తీవ్రమైన ఛాతి నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలాడు. కుటుంబసభ్యులు ఆయనను వెంటనే పరిగిలోని సర్కారు దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం వికారాబాద్‌లోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

బషీరాబాద్, ఆగస్టు 9 : మండల పరిధిలోని కొర్విచెడ్ పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు నరసింహ రెడ్డి దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్న. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## పీఆర్టీయూ సభ్యత్వన మోదు




కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాలలోసభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న పీఆర్టీయూ నాయకులు

కులకచర్ల, ఆగస్టు 9 :మండల పరిధిలోని ముజాహిద్‌పూర్, పుట్టపహడ్, సాల్వీడ్ ఉన్నత పాఠశాలల్లో శనివారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పీఆర్టీయూ నాయకులు నిర్వహించారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన పదోన్నతులు, బదిలీలు సంఘం అభ్యర్థన మేరకు జరిగాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ డీఏ బకాయిలు, పీఆర్సీ ప్రకటించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను బీఈడీ వారికి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, పరిగి మండల అధ్యక్షుడు శ్రీశైలం, రాష్ట్ర బాధ్యులు పెంటయ్య, నర్సింహులు, కిష్టయ్య, సతీశ్, మండల కార్యవర్గ సభ్యులు శేఖర్, సంతోశ్, బాల్య తదితరులు పాల్గొన్నారు.

**ధారూరు:** ప్రతి పాఠశాలకు ఒక ప్రధాన ఉపాధ్యాయుడు ఉండే విధంగా చూడాలని పీఆర్టీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం ధారూ రు మండల పరిధిలోని రాంపూర్ తండా, కెరెల్లి, బాచారం, ఎబ్బనూరు, చింతకుంట, హరి దాస్ పల్లి, ధారూర్ బాలికల పాఠశాల, గట్టేపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీయూ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాణిక్యం ,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

## మధ్యాహ్న భోజన పథకాన్ని ఫౌండేషన్‌కు అప్పజెప్పొద్దు

వికారాబాద్, ఆగస్టు 9 : మధ్యాహ్న భోజన పథకం హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు అప్పజెప్పే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం, గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలు ప్రారంభమైనా చేసిన వాటికే బిల్లులు రాలేదని ఆందోళన చెందుతున్నారన్నారు. పైగా రాగి జావ పోయాలి, బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా? కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఆలీ, రాజు, మల్లేశం, సత్యమ్మ, తిరుమలమ్మ, మాధవి, వెంకటమ్మ, అంజమ్మ, మొగులమ్మ, లావణ్య, ఎల్లమ్మ, నరసమ్మ, సరిత, లక్ష్మీ పాల్గొన్నారు.

## పాఠశాల భవన రేకుల వేలం

దోమ, ఆగస్టు 9 : మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పురా తన భవనానికి సంబందించిన రేకులను శుక్రవారం వేలం నిర్వహించగా వేలం లో పలువురు టెండర్ దారులు పోటీ పడగా చివరకు పరిగికి చెందిన ఓ వ్యక్తి 43, 500 లకు టెండర్ ద్వారా దక్కించుకున్నట్లు తహసీల్దార్ పురుషోత్తం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీవో మహేష్ బాబు, ఎంపీవో సోమలింగం,పంచాయితీ కార్య దర్శి చంద్ర శేఖర్,పాఠశాల ప్రధానోపా ధ్యా యుడు ఆంజనేయు లు, పాఠశాల సిబ్బంది, టెండర్‌దారులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివి



తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది

కులకచర్ల, ఆగస్టు 9 :మండల పరిధిలోని కామునిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు పండరీబాయి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి పోషకాలను అందిస్తాయని తెలిపారు. పుట్టిన వెంటనే బిడ్డకు తప్పని సరిగా తల్లి పాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంలా పనిచేస్తాయని అన్నారు. గర్భిణీ మహిళలు తప్పినిసరిగా అంగన్‌వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని, వారికి పౌష్టికా ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించాలని సూచించారు. గర్భిణులు ఆకు కూరలు, గుడ్లు, మాంసం, చేపలు, పండ్లు, కూరగాయలు అందించాలని సూచించారు. తల్లి పాలు వ్యాధినిరోదక శక్తిని ఇస్తాయని అన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయులు రజిత, లలి త, సుమతి, ఏఎన్ఎం సుజాత, జంగమ్మ, ఆశకార్యకర్త బాలమణి, ఆయా కవిత పాల్గొన్నారు

## కరెంట్ సమస్యను పరిష్కరించాలని వినతి

మర్పల్లి, ఆగస్టు 9 : మండలంలోని బుచన్ పల్లి గ్రామంలో ని 10 వ వార్డులో ఇసికనెల్లి ఇంద్రమ్మ ఇంటిదగ్గర 25 రోజుల క్రితం తెగిపడిన కరెంటు వైరు స్తంభానికి బిగించకుండా కిందనే ఉంచారని ఆ వార్డు సభ్యులు తెలిపారు. అసలే వర్షా కాలం కావడం రాత్రిల్లో కరెంటు లేక ఎక్కడ ఏమి ఉంటుందోనని భయాం దోళనకు గురవు తున్నామన్నారు. వార్డులో కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు అధికారులకు చెప్పినా సమస్యను పరిష్కరించలేదన్నారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి స్తంభానికి కరెంటు వైరు బిగించి సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

PLOT FOR SALE
★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962